సేవాగుణం అలవర్చుకోవాలి

రక్తదాన శిబిరంలో కందాళ విజయమ్మ

ఖమ్మం రూరల్, జనవరి 8: సమాజంలో ప్రతి ఒక్కరూ తమవంతు సేవాగుణం అలవార్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి విజయమ్మ అన్నారు. ఈ నెల 9న కందాళ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని కందాళ క్యాంపు కార్యాలయంలో కందాళ యువసేన అధ్యక్షుడు మేకల ఉదయ్ ఆధ్వర్యంలో మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమయలపాలెం, ఖమ్మం రూరల్ మండలంలోని ఆయా గ్రామాల నుంచి వచ్చిన యువకులు, కార్యకర్తలు తలసేమియా పిల్లల కోసం రక్తదానం చేశారు. సుమారు 65 మంది శిబిరంలో రక్తదానం చేశారు. తొలుత కందాళ విజయమ్మ తన కూతురు దీపిక, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుతో కలిసి రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ర్తకదానం చేసిన యవకులకు పండ్లు, పాలు, జ్యూస్ అందజేశారు. మాజీ ఎమ్మెల్యే కందాళ వీడియో కాల్ ద్వారా నిర్వాహకులు, రక్తదానం చేసిన యువకులను అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వేముల వీరయ్య, ఉన్నం బ్రహ్మయ్య, బాషబోయిన వీరన్న, నాయకులు గూడ సంజీవరెడ్డి, చాట్ల పరుశురాం, మట్టా వెంకటేశ్వరరావు, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

10 నుంచి క్రికెట్ పోటీలు

వైరాటౌన్, జనవరి 8: క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా వైరాలో ఈ నెల10వ తేదీన రాజీవ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ పోటీల కరపత్రాలను సోమవారం ఆవిష్కరించి మాట్లాడుతూ పోటీలను ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ప్రారంభిస్తారని అన్నారు. ఎంట్రీలకు 8639174884, 8179464294, 9063683939 ఫోన్ నెంబర్‌లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

కొణిజర్ల, జనవరి8 : కొణిజర్ల పీహెచ్‌సీ పరిధిలోని గుబ్బగుర్తి, అంజనాపురం గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పలు ఆరోగ్య కార్యక్రమాల్లో ముఖ్యమైన అసంక్రమిక వ్యాధులు అయిన బీపీ, షుగర్, టీబీ, సికిల్‌సెల్ అనీమియా, చిన్నపిల్లల వ్యాధినిరోధక టీకాలపై అవగాహన కల్పించి పరీక్షలు చేశారు. సామాజిక ఆరోగ్య అధికారి మధుసూదనరావు, తులసి, ఉమాదేవి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సిమెంట్ బల్ల ఏర్పాటు

పెనుబల్లి, జనవరి 8: లయన్స్‌క్లబ్ ఆఫ్ సప్తగిరి వీ.ఎం.బంజర వారి ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుడు కారుమంచి ఆనంద్ ఆర్థికసాయంతో గంగదేవిపాడు గ్రామంలో పాలసేకరణ కేంద్రం వద్ద సోమవారం సిమెంట్ బల్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్.కే.అబ్దుల్‌సలాం, పోట్రు వెకంటేశ్వరరావు, సుంకర సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **వేము బాబు**, S/o : **ప్రభాకర్, వయస్సు** : 33 సం॥లు, **నివాసం** : నిదానపురం గ్రామం, మధిర మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **7** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ మధిర సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా పరిషత్ మధిర మండల పరిషత్ నిదానపురం గ్రామ పంచాయితీ ఏరియాలోని నిదానపురం గ్రామము నందు గల ఇ.నెం. 6-81గా గల ఆర్.సి.సి. గృహము నిర్మాణ వైశాల్యము (టాయిలెట్స్‌తో సహా) చ॥అ॥ 772.25లు, కరంటు మీటరు, నీటిపంపు యుక్తముగా గల మొత్తం స్థలం విస్తీర్ణం చ॥గ॥ 256లు, **డాక్యుమెంట్ నెం. 2320/2023** గల ఆస్తినకు సరిహద్దులు : **తూర్పు**: గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణము** : వేము ప్రకాష్ గారి ఇల్లు, **పడమర** : వేము కరుణాకర్ గారి ఇల్లు, **ఉత్తరం** : వేము తిరేజామ్ గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **తలారి రాజేకుమార్**, S/o : **భాస్కర్‌రావు, వయస్సు** : 33 సం॥లు, **వృత్తి** : ప్రైవేటు ఉద్యోగి, **నివాసం** : ఇ.నెం. 11-11-175/5, శ్రీరామగిరి వీధి, ఖమ్మం నగరము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, కూసుమంచి సబ్ రిజిష్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, రఘునాథపాలెం రెవిన్యూ మండలం, శివాయిగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని, కోయచలక రెవిన్యూ గ్రామ సర్వే నెం. 187, 188, 189/ఆ, & 189/ఆ1 మింజుమలే., ప్లాటు నెం. 39, విస్తీర్ణం : 200-00 చ॥గ॥ = 167-22 చ॥మీ॥ **డాక్యుమెంట్ నెం. 8864/2021** గల ఆస్తినకు సరిహద్దులు : **తూర్పు**: కిలారు విశ్వనాథ్ కుమార్ గారి ప్లాటు నెం.18, **పడమర** : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు **ఉత్తరం** : తలారి రాజేకుమార్ గారి ప్లాటు నెం. 40, **దక్షిణం** : తలారి రాజేకుమార్ గారి ప్లాటు నెం. 38.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

INDUSIND BANK LTD.
LIGHT COMMERCIAL VEHICLE FOR SALE
1). ALU 2518 T, MODEL : 2020, TS04UD1681.
2). JCB 3DX, MODEL : 2019, TS04EX7587.
Cell:9959346687
D-NO-6-2-102/2ZP CENTRE NEAR SIDARDHA HOSPITAL KHAMMAM- 507002

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **షేక్ తాజ్**, S/o : **షర్ఫుద్దీన్, వయస్సు** : 20 సం॥లు, **వృత్తి** : వ్యాపారం, **నివాసం** : పెద్దతండ, ఖమ్మం రూరల్ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, కూసుమంచి సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ సబ్ రిజిష్ట్రార్ కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలం, పెద్దతండ, గ్రామ పంచాయితి పరిధిలో, ఏదులాపురం రెవిన్యూ గ్రామ స.నెం. 179/ఆ1/ఆ మిం.లే. విస్తీర్ణం చ॥గ॥ 605.00 - 505-84 చ॥మీ॥లు, **డాక్యుమెంట్ నెం. 30/2012** గల స్థిరాస్తి నివేశన ఖాళీ స్థలమునకు సరిహద్దులు : **తూర్పు**: నీతారాములు గారి ఖాళీ స్థలం, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : బాణోతు చక్రం గారి ఖాళీ స్థలం, **దక్షిణం** : విక్రయించిన వారి ఖాళీ స్థలం.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

కాల్ చేస్తారు.. ఖాళీ చేస్తారు
జర జాగ్రత్త..!

కారేపల్లి, జనవరి 8: ప్రభుత్వ పథకాల కోసం ప్రజాపాలన సభల్లో దరఖాస్తు ఇచ్చారా..? అయితే, ఈ వార్త మీ కోసమే..! ప్రజాపాలన దరఖాస్తుదారులే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు వలవిసురుతున్నారు. తమ వలలో చిక్కిన వారిని నిలువునా దోచేస్తున్నారు. దరఖాస్తుదారులు అప్రమత్తంగా ఉండాలని కారేపల్లిసీఐ బి.తిరుపతిరెడ్డి, ఎస్సై పుష్పాల రామారావు హెచ్చరిస్తున్నారు. వారు సోమవారం విలేకరులకు ఇలా వివరించారు.

కాల్ చేసి.. ఓటీపీ అడిగి.. ఖాళీ చేస్తారు

ఐదు గ్యారెంటీ పథకాలకు మీరు దరఖాస్తు చేసినట్లయితే.. మీ నంబర్‌కు ఫోన్ కాల్ రావొచ్చు. కాల్ చేసిన వారు చాలా మర్యాదగా.. ''మీరు ఐదు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేశారు కదా..! మీ వివరాలు ఆన్‌లైన్ చేస్తున్నాము. మీ నంబరుకు ఓటీపీ వస్తుంది. అది చూసి చెప్పండి'' అంటారు. మీరు నిజమేనని నమ్మి, ఓటీపీ చెప్పారో.. అంతే సంగతులు. మీ మొబైల్ నంబరుకు లింక్ అయి ఉన్న బ్యాంక్ ఖాతా(ల) నుంచి డబ్బు మాయమవుతుంది. మీకు ప్రభుత్వ కార్యాలయం నుంచి అధికారులుగానీ, సిబ్బందిగానీ ఇలా ఫోన్ చేసి ఓటీపీ అడగరు. ఎవరైనా ఫోన్ చేసి, ఈ పథకాల పేరు చెప్పి, ఓటీపీ చెప్పాలని అడిగితే.. వెంటనే కాల్ కట్ చేయండి. సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి. దరఖాస్తుదారులు ఏమరుపాటుగా ఉండో, ఆ ఫోన్ కాల్‌ను నమ్మో.. ఓటీపీ చెప్పారంటే.. వారి సెల్ నంబర్‌తో లింక్ అయి ఉన్న బ్యాంకు ఖాతా(ల)లోని డబ్బంతా మాయమయ్యే ప్రమాదం ఉంటుంది. ''కాబట్టి, దరఖాస్తుదారులంతా జాగ్రత్తగా ఉండాలి. ఈ విషయాన్ని మరో పదిమందికి చెప్పి, అప్రమత్తం చేయాలి'' అని, దరఖాస్తుదారులను సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై రామారావు కోరారు.

ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను..
ప్రత్యేకాధికారులు పర్యవేక్షించాలి

మామిళ్లగూడెం, జనవరి 8: ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు ప్రక్రియను ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ వీపీ గౌతమ్ సూచించారు. దరఖాస్తుల నమోదు ప్రక్రియ నిర్ణీత సమయంలోగా పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ప్రజాపాలన దరఖాస్తుల డాటా నమోదుపై నూతన కలెక్టరేట్‌లో ప్రత్యేక అధికారులతో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాపాలన గ్రామసభల్లో గ్రామీణ ప్రాంతాల నుంచి 3,78,788 దరఖాస్తులు, పట్టణ ప్రాంతాల నుంచి 1,09,764 దరఖాస్తులు కలిపి మొత్తంగా 4,88,316 దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. జిల్లాలో 40 ప్రాంతాల్లో 1,310 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించి జనవరి 5 నుంచి డాటా ఎంట్రీ ప్రక్రియను ప్రారంభించినట్లు చెప్పారు. ఈ నెల 12లోగా ప్రక్రియ పూర్తయ్యేలా కార్యాచరణ చేసినట్లు తెలిపారు. సోమవారం వరకు సుమారు 2 లక్షల దరఖాస్తుల డాటా ఎంట్రీ పూర్తయినట్లు చెప్పారు. కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, జడ్పీ

గడువులోగా పోర్టల్‌లో పూర్తిచేయాలి
స్పెషలాఫీసర్ల సమీక్షలో కలెక్టర్ వీపీ గౌతమ్

మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

సీఈవో అప్పారావు, ఆర్డీవోలు జీ.గణేశ్, అశోక్ చక్రవర్తి, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ రైస్ డెలివరీ సకాలంలో పూర్తిచేయాలి

జిల్లాలో గత 2022-23 వానకాలం, యాసంగి సీజన్ల సీఎంఆర్ రైస్ డెలివరీ, ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు లక్ష్యాలను నిర్దేశిత సమయంలో పూర్తి చేసే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. 2022-23 వానకాలం, యాసంగి సీజన్ల సీఎంఆర్ రైస్ డెలివరీ, ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదుపై రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి హైదరాబాద్ సచివాలయం నుంచి జిల్లాల కలెక్టర్లతో సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం నుంచి కలెక్టర్ వీపీ గౌతమ్ మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో ప్రతిరోజూ నిర్దేశిత లక్ష్యం మేరకు సీసీఐకి సీఎంఆర్ రైస్ సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజాపాలన దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని తెలిపారు. కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డీ.మధుసూదన్‌నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జడ్పీ సీఈవో అప్పారావు, డీఆర్డీవో విద్యాచందన, డీపీవో హరికిషన్, డీసీవో విజయకుమారి, డీసీఎస్‌వో శ్రీలత, ఏడీఏ సరిత తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా సాగుతున్న దరఖాస్తుల ఆన్‌లైన్

వేంసూరు, జనవరి 8: అభయహస్తం ప్రజాపాలన సభల ద్వారా వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ శరవేగంగా సాగుతున్నది. సోమవారం నాటికి తొమ్మిది గ్రామ పంచాయతీల్లో పూర్తయింది. మూడురోజుల్లోగా మండలంలోని దరఖాస్తులన్నింటినీ పూర్తి చేసేలా ఎంపీడీవో రమేశ్, డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ పర్యవేక్షణ చేస్తున్నారు.

పెనుబల్లి, జనవరి8 : ప్రజాపాలన గ్రామ సభల్లో ప్రజల నుంచి తీసుకున్న దరఖాస్తులను అధికారులు ఆన్‌లైన్ చేయిస్తున్నారు. మండలంలోని మొత్తం 33 పంచాయతీలకు 19,429 దరఖాస్తులు స్వీకరించారు. ఈ దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను ఎంపీడీవో శ్రీనివాసరావు పర్యవేక్షిస్తున్నారు.

తల్లాడ, జనవరి 8 : ప్రజాపాలన గ్రామ సభలో స్వీకరించిన దరఖాస్తుల్లో 8 వేలకు పైగా దరఖాస్తులను ఆన్‌లైన్ చేశామని తహసీల్దార్ రవికుమార్ పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా 19,758 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

వైరాటౌన్, జనవరి 8 : ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం పరిశీలించారు.

బోనకల్లు, జనవరి 8: మూడు రోజుల నుంచి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అశోక్ మాట్లాడుతూ.. కలెక్టర్ ఆదేశాల మేరకు 6 గ్యారంటీల పథకాలకు దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుదారుడి వివరాలను ఆన్‌లైన్ చేస్తున్నట్లు తెలిపారు.

కూసుమంచి(నేలకొండపల్లి), జనవరి 8: మండలంలో 22,350 ప్రజాపాలన దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో జలమారెడ్డి తెలిపారు. 35 మంది ద్వారా ప్రతి రోజు 2 వేల వరకు దరఖాస్తులు ఆన్‌లైన్ పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

ముదిగొండ, జనవరి 8: అభయహస్తం పథకాల అమలు కోసం ప్రజాపాలనలో తీసుకున్న దరఖాస్తుల డెటా ఎంట్రీ మండలంలో కొనసాగుతున్నది.

ఎంసెట్ మెటీరియల్ అందజేత

కారేపల్లి,జనవరి 8: పర్సా ట్రస్టు చైర్మన్ పర్సాపట్టాభి రామారావు- విజయలక్ష్మి దంపతులు సోమవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సుమారు రూ.25 వేల విలువైన ఎంసెట్ మెటీరియల్‌ను ఎస్సై పుష్పాల రామారావుతో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులు కృషి, పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

మంత్రులను కలిసిన 'గ్రానైట్' నాయకులు

మామిళ్లగూడెం, జనవరి 8: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను తెలంగాణ రాష్ట్ర గ్రానైట్ పరిశ్రమల రాష్ట్ర, జిల్లా నాయకులు సోమవారం కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సన్మానించారు. నాయకులు రాయల నాగేశ్వరరావు, ఉప్పల వెంకటరమణ, పీ.నరేంద్ర, టీ. కోటేశ్వరరావు, పీ.యుగందర్, ఎన్.శ్రీనివాసరెడ్డి, ఖాసీం, డీ.రాకేశ్ పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటిని సన్మానించిన నాయకులు

బైక్ కొనివ్వలేదని యువకుడి ఆత్మహత్య

తిరుమలాయపాలెం, జనవరి 8: తండ్రి బైక్ కొనివ్వలేదని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని బచ్చోడుకు చెందిన అంగిరేకుల గణేశ్ (26) తన తండ్రి లచ్చయ్యను బైక్ కొనివ్వమని అడిగాడు. మిరప కాయలు అమ్మిన తర్వాత కొనిస్తానని తండ్రి చెప్పినా వినకుండా ఆదివారం కలుపు మందు తాగాడు. కుటుంబసభ్యులు అతడిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందాడు. మృతుడికి ఏడాది క్రితం వివాహమైంది. భార్య సింధు, కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు కేసు దరాప్తు చేస్తున్నారు.

కేయూ డిగ్రీ పరీక్షల్లో ఇద్దరు డిబార్

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 8: ఖమ్మం జిల్లాలో జరుగుతున్న డిగ్రీ పరీక్షల్లో సోమవారం ఇద్దరు విద్యార్థులు కాపీయింగ్‌కు పాల్పడ్డారు. వారిని డిబార్ చేసినట్లు పరీక్షల విభాగం కంట్రోలర్ మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు

పొరపాట్లు లేకుండా డేటా నమోదు చేయాలి: కలెక్టర్

కొణిజర్ల, జనవరి 8: పొరపాట్లు లేకుండా డేటా నమోదు చేయాలని కలెక్టర్ వీపీ గౌతమ్ సూచించారు. మండలంలోని తనికెళ్ల విజయ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న డేటా ఎంట్రీ ప్రక్రియను సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఇప్పటి వరకూ ఎన్ని దరఖాస్తులను పోర్టల్‌లో నమోదు చేశారో అడిగి తెలుసుకున్నారు. రేషన్, ఆధార్‌నెంబర్లు జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఈ డేటా ఎంట్రీని ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. అధికారలు సూచించిన ప్రదేశంలో మాత్రమే డేటా ఎంట్రీ ఆపరేటర్లు దరఖాస్తుల నమోదు ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు.

విన్నపాలు వినవలె..!

సమస్యలను పరిష్కరించాలని కార్మికులు,
బకాయి వేతనాలను చెల్లించాలని ఉపాధ్యాయులు,
కాలనీ వెతలు తీర్చాలని నాయకులు,
పత్తి కొనుగోలు చేయాలని రైతు ప్రతినిధులు..
ఇలా, కొత్త ప్రభుత్వానికి విజ్ఞప్తులు వెల్లువలా వస్తున్నాయి.

సింగరేణి ఓబీ కార్మికులకు న్యాయం చేయాలి

సత్తుపల్లి టౌన్, జనవరి 8 : కాంట్రాక్టర్ పనులు సకాలంలో పూర్తి చేయకుండా నిర్లక్ష్యవైఖరి అవలంబిస్తున్నందున కొత్త టెండర్‌లు సింగరేణి యాజమాన్యం పిలవడంతో సమ్మె చేపట్టినట్లు సింగరేణి వోసీలోని ఓబీ కాంట్రాక్టు కార్మికులు సోమవారం ఇక్కడ తెలిపారు. సత్తుపల్లి సింగరేణి వోసీలో ఓబీ కాంట్రాక్టు కార్మికులు సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి సోమవారం వారిని కలుసుకుని మాట్లాడి వినతిపత్రం స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమస్యలను సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో నాయకుడు మట్టా దయానంద్ విజయ్‌కుమార్, కార్మికులు పాల్గొన్నారు.

కేజీబీవీ టీచర్ల వేతనాలు వెంటనే చెల్లించాలి

బోనకల్లు, జనవరి 8: కేజీబీవీ ఉపాధ్యాయుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా నాయకుడు వల్లంకొండ రాంబాబు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో సంఘ నాయకులు, ఉపాధ్యాయులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు నెలలుగా కేజీబీవీ ఉపాధ్యాయులు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని వారి వేతనాలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో గుగులోతు రామకృష్ణ, కే.రమేష్, కమలవాహిని, రాణి, వసుంధర, కవిత, లావణ్య, రత్నమాల పాల్గొన్నారు.

భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లి, జనవరి 8 : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఏఐటీయూసీ, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్, డీఈవోలకు ఖమ్మంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కుంటా వెంకమ్మ, మహాదేవలక్ష్మి, పూచి సీత, నాగమణి, వెంకటలక్ష్మి, కృష్ణవేణి, రాజ్యలక్ష్మి, మరియమ్మ, అనసూర్య, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లి, జనవరి 8 : గౌరిగూడెం గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ యోగేశ్వరరావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. సీపీఎం మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకుని సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు యలగం కృష్ణ, తోటకూర వెంకట్రావు, బొడ్డు మహేశ్, బాలాజీ, పార్వతి, మహాలక్ష్మి, నాగమణి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలి

బోనకల్లు, జనవరి 8: సీసీఐ ద్వారా రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేయాలని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు కోరారు. సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ముందుగా అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు. లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షుడు మాదినేని వీరభద్రరావు మాట్లాడుతూ.. సీసీఐకు రైతులు పత్తిని అమ్మేందుకు తీసుకెళ్తే తరుగు పేరుతో కటింగ్ చేస్తున్నారని, దీనివల్ల రైతులు నష్టపోతున్నారని, సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ.. వాస్తవంగా సీసీఐ అధికారులు తరుగు పేరుతో కటింగ్ చేసిన విషయం తన దృష్టికి వచ్చిందని, ఈ విషయంపై సీసీఐ కొనుగోలు చేసే బయ్యర్లతో మాట్లాడి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేసేందుకు మరోసారి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ పున్నం చందర్, ఎంపీడీవో బయ్యవరపు అశోక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అమెరికాలో ప్రమాదం.. వీఎం బంజర వాసి మృతి

పెనుబల్లి, జనవరి 8: రోడ్డు ప్రమాదంలో అమెరికాలో వీ.ఎం.బంజరకు చెందిన ము